పత్రికాప్రకటన                                                                 కాకినాడ, 17.2.2020

సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలలోని 29 ఎస్.సి, ఎస్.టి బ్యాక్ లాగ్ పోస్ట్ ల భర్తీ, 5 కారుణ్య నియామకాలకు సంబంధించి 34 మంది అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఇందులో భాగంగా 12 మంది ఎస్సి అభ్యర్థులు, 17 మంది ఎస్టి అభ్యర్థులకు బ్యాక్ లాగ్ పోస్టులలో నియామకాలకు, 5గురు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్యనియామకాలకు ఆయన నియామక పత్రాలు పంపిణీ చేశారు. జిల్లాలో గత జులై 1వ తేదీ నుండి 15.2.2020 వరకూ మొత్తం కారుణ్య నియామకాలను జరుపగా ఇందులో జూనీయర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ కేడర్లలలో 63 మందికి, గ్రామ రెవెన్యూ అధికారి కేడరులో 6గురికి, ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధ చట్టం క్రింద నమోదైన కేసులలో బాధితులు 16 మందికి ఈ ఉద్యోగ నియామకాలు జరిపారు. సోమవారం మరో 5గురికి క్రొత్తగా జరిపిన నియామకాలతో ఈ సంఖ్య 90కి చేరింది. ఈ సందర్భంగా నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ మురళీధరరెడ్డి అభినందలు తెలియజేసి, వారి వారి నియామాకాల్లో అంకిత భావంతో పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జడ్పి సిఈఓ యం.జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)

పత్రికాప్రకటన                                                                 కాకినాడ, 17.2.2020

జిల్లాలో ఖాళీగా ఉన్న 649 గ్రామ రెవెన్యూ అధికారి గ్రేడ్-2 పోస్ట్ లను ప్రభుత్వ ఉత్తర్వులు నెం.13, తేదీ.27.1.2020 ప్రకారం అర్హత కలిగిన గ్రామ రెవెన్యూ సహాయకులకు పదోన్నతుల కల్పన ద్వారా భర్తీకి చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి తెలియజేశారు. ఇందులో 454 పోస్టుల భర్తీ ప్రక్రియ సోమవారం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పదోన్నతులను అభ్యర్థుల అర్హతలు, సీనియారిటీలను బట్టి పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ అంశంలో పదోన్నతులు కల్పిస్తామని, కావలసిన చోట పోస్టింగ్ వేయిస్తామని అభ్యర్థుల నుండి డబ్బులు వసూలు చేస్తూ పైరవీలు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, అటువంటి దళారులను, పైరవీలను నమ్మి అభ్యర్థులు ఎవరూ మోసపోవద్దని ఆయన కోరారు. అటువంటి దళారులు, పైరవీకారులు తారసపడినపుడు అభ్యర్థులు తెలియజేస్తే, సదరు వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తమ ప్రకటనలో తెలియజేశారు.

(సమాచార శాఖచే జారీ)